క్లుప్తంగా

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



రేగొండ: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్సై రవికుమార్ అన్నారు. రేగొండ మండల కేంద్రంలో ఎస్సై ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా ఉండేందుకు సీసీ కెమెరాలు పని చేస్తాయని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, దొంగలను గుర్తించేందుకు మండలంలోని అన్ని గ్రామాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

సైన్స్ పరికరాల పంపిణీ



వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం మండలాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూర్యకిరణ్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి సైన్స్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాస్త్రీయ దృక్పథం ఏర్పరచడంలో సైన్స్ పరికరాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవీ సత్యనారాయణ, జయరాం, శ్రావణ్‌కుమార్, నర్సింహారావు ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



మల్హర్: మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన తంగేడ ప్రకాశ్ రావు కిడ్నీ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబును సంప్రదించారు. ఈ మేరకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.2.50లక్షలు మంజూరు చేయించారు. ఆస్పత్రి సహాయకుడి ద్వారా శుక్రవారం హైదరాబాద్‌లో ఎల్‌ఓసీని కుటుంబ సభ్యులకు అందజేశారు.

అక్రమాలను అరికట్టాలి

మహదేవపూర్: సదరం క్యాంపు నిర్వాహణలో స్లాట్ బుకింగ్‌లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సదరం క్యాంపు తేదీలను ప్రకటించిన వెంటనే దళారులు రంగ ప్రవేశం చేసి మీసేవ కేంద్రాల్లో 10 నిమిషాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవడం జరుగుతుందని ఆరోపించారు. అధికారులు, మీసేవా నిర్వాహకులు, దళారులు కుమ్మకై అనర్హులకు సదరం క్యాంపులో సర్టిఫికెట్లు ఇప్పించి పింఛన్ మంజూరు చేస్తున్నారని వాపోయారు. దీంతో నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారని మండలాల వారిగా సదరం క్యాంపు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కమిటీ ఎన్నిక



మల్హర్: మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో టీపీఎస్ఎఫ్(తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్) నూతన కమిటీ శుక్రవారం ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల గౌరవ అధ్యక్షుడిగా జెల్లల శేఖర్, అధ్యక్షుడిగా చెల్కల రాజు, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల సరిత, ఉపాధ్యక్షుడిగా పగడాల ప్రసాద్, ట్రెజరెరీగా చల్ల ప్రవీణ్‌కుమార్, కమిటీ సభ్యులుగా కుమారస్వామి, నరేష్, సమ్మరాజు, భాస్కర్, వెన్నల, సునీత, రమేష్, సాయిచరణ్, శివప్రసాద్, సతీష్‌లను ఎన్నుకున్నారు.

గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలి

టేకుమట్ల: మండల కేంద్రంలో భారత్ గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేసి వినియోగదారులకు గ్యాస్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారెపెల్లి మల్లేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు చిట్యాల, మొగుళ్లపల్లి మండల కేంద్రాల నుంచి టేకుమట్ల మండలంలోని పలు గ్రామాలకు గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారని, కొన్ని సందర్భాల్లో సరైన సమయానికి గ్యాస్ అందక గృహిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ మండలంలోని గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేసినట్లు టేకుమట్ల మండల కేంద్రంలో సైతం భారత్ గ్యాస్‌ను ఏర్పాటు చేస్తే మండల ప్రజలకు గ్యాస్ ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి భారత గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేకాధికారులు



కాళేశ్వరం: సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మీరాజయ్య

కాటారం: గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవీ కాలం ముగిసి పోవడంతో శుక్రవారం ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు. కాటారం గ్రామ పంచాయతీలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సంజీవరావు, గంగారం, ధన్వాడ గ్రామ పంచాయతీల్లో ఎంపీడీఓ శంకర్‌నాయక్, పలువురు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు చేపట్టారు. కాటారం గ్రామపంచాయతీలో ప్రత్యేకాధికారి నర్సరీ, వాటర్ ట్యాంక్‌లను పరిశీలించారు. లక్ష్యానికి అనుగుణంగా మొక్కలను నాటాలని, వాటర్ ట్యాంక్‌లను నెలలో నాలుగుసార్లు శుభ్రం చేయాలని ఆదేశించారు. పాడుబడిన బావులు పూడ్చి వేయాలని, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎంపీడీఓ గంగారం మోడల్ స్కూల్, రేషన్ దుకాణంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారులను జీపీ అధికారులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు షగీర్‌ఖాన్, బీరెల్లి కరుణాకర్, ఉమాదేవి, రజిత తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కాళేశ్వరం, మెట్‌పల్లి పంచాయతీల్లో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, అన్నారం, చంద్రుపల్లిలో ఆర్‌డబ్ల్యూస్ ఏఈఈ వినయ్, పలుగుల, మద్దులపల్లిలో పశువైద్యాధికారి మల్లేష్ పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. వారి వెంట కార్యదర్శులు సత్యనారాయణ, మంజూర్, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

రేగొండ: మండలంలోని 19 మంది గ్రామ ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాల్లో ప్రత్యేక అధికారులుగా శుక్రవారం విధుల్లో చేరారు.



కాటారం: బాధ్యతలు స్వీకరిస్తున్న సంజీవరావు

కలెక్టర్ భవేశ్‌మిశ్రా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్లు గ్రామ పంచాయతీలో చేయవలసిన పనుల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, రవికుమార్, ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



మోదేడులో బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీఓ

పలిమెల: సర్పంచుల పదవీకాలం ముగిసినందున మండలంలోని ఆయా జీపీలకు ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక అధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని పలిమెల గ్రామపంచాయతీకి జిల్లా వ్యవసాయాధికారి విజయభాస్కర్, మోదేడుకు ఎంపీడీఓ శ్రీనివాస్, సర్వాయిపేట, లెంకలగడ్డకు తహసీల్దార్ హేమ, ముకునూర్‌కు ఎంపీఓ ప్రకాశ్‌రెడ్డి, దమ్మూగూడెం, నీలంపల్లిలకు మిషన్ భగీరథ ఏఈ సాయిరాంలు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించి సిబ్బందితో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు.

వ్యసనాలకు బానిసకావొద్దు



మాట్లాడుతున్న డీఎస్పీ రాములు

మొగుళ్లపల్లి: గ్రామస్తులు వ్యసనాలకు బానిస కావొద్దని డీఎస్పీ రాములు అన్నారు. శుక్రవారం మండలంలోని మొట్లపల్లి గ్రామంలో పోలీసుల బలగాలతో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వాహనాల తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో నంబర్ ప్లేట్ లేని 22 వాహనాలను, మూడు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ.. గ్రామాల్లో యువత గుట్కా, మద్యం, గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలను నడపవద్దని పేర్కొన్నారు. డ్రంకన్‌డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష పడుతుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ వేణుచందర్, మొగుళ్లపల్లి ఎస్సై మాధవ్ గౌడ్, చిట్యాల ఎస్సై రమేష్, రేగొండ ఎస్సై రవికుమార్, ఘనపురం ఎస్సై సాంబమూర్తి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో దళితులకు నిరాశ



మాట్లాడుతున్న దేవేందర్

కాటారం: బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో దళిత సమగ్రాభివృద్ధిపై ఎలాంటి చిత్తశుద్ధి చూపలేదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్ ఆరోపించారు. మండల కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దేవేందర్ మాట్లాడారు. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంటు బడ్జెట్ దళితులకు నిరాశకరంగా ఉందన్నారు. గత ఏడాది కేటాయించిన బడ్జెట్‌లో 40 శాతం నిధులు ఖర్చు చేయకుండానే మురుగబెట్టారని విమర్శించారు. దళితుల ప్రత్యక్ష ప్రయోజనాల కోసం సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేస్తూ పేదలకు ద్రోహం చేసే విధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్, చందు, కొలుగూరి స్వామి, రాజయ్య, గట్టయ్య, రవీందర్, పొట్టయ్య, సంతోష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలి



చిట్యాల: ఓటరు నమోదు ఫారాన్ని చూపుతున్న ఉపాధ్యాయులు

టేకుమట్ల: ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ మంజుల కోరారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో ఎమ్మెల్సీ ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2020లోపు డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన పట్టభద్రులు ఈ నెల 6లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. గతంలో ఎమ్మెల్సీ ఓటు హక్కును ఉన్న అభ్యర్థులు సైతం మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఫారంతో పాటు డిగ్రీ మెమో, ఆధార్, ఓటర్ ఐడీ జిరాక్స్‌లపై గెజిటెడ్ సంతకం చేపించి తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఆమె వెంట డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, ఆర్ఐ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ విజయ్, తదితరులు ఉన్నారు.

చిట్యాల: నల్గొండ–వరంగల్–ఖమ్మం జిల్లాలోని ఉపాధ్యాయులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ కోరారు. నియోజకవర్గం వ్యాప్తంగా చేపట్టే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ లో భాగంగా శుక్రవారం పీఆర్టీయూ టీఎస్ చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ హాజరై మాట్లాడారు. రాబోయే నల్గొండ–వరంగల్–ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హతలు కలిగిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ టీచర్లు వారి కుటుంబంలో అర్హత కలిగిన కుటుంబ సభ్యుల అందరితో ఫిబ్రవరి 6లోగా ఓటరుగా పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు ఫారం 18లను అందిచారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పంచిక భగవాన్ రెడ్డి, బండి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబారు రాంనారాయణ, వెల్దండి హన్మంత్ మండల ఉపాధ్యక్షురాలు శైలజ పాల్గొన్నారు.



టేకుమట్ల: మాట్లాడుతున్న తహసీల్దార్ మంజుల

భూపాలపల్లి అర్బన్: జిల్లాలోని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఉప ఎన్నిక ఉంటుందన్నారు. గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారిని గుర్తించి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్ నమోదు చేయించాలని కోరారు. ఈ నెల 6 వరకు గడువు ఉందన్నారు.

‘ఉపాధిహామీ’ ఆవిర్భావ వేడుకలు



రేగొండ: కేక్ కట్ చేస్తున్న ఎంపీడీఓ సురేందర్

రేగొండ: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఆవిర్భావ వేడుకలను ఎంపీడీఓ సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు ఉపాధిహామీ పథకం నిధుల ద్వారానే జరిగయన్నారు. ఈ పథకం ద్వారా కూలీలు ఆర్థికంగా అభివృద్ధి చెందారాని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లిగోరి తహసీల్దార్ రవికుమార్, ఎంపీఓ రామ్‌ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రావణి, శ్వేత, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ రామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఏపీఓ అలీం, పంచాయతీ కార్యదర్శి, ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

మహాముత్తారం: ఉపాధిహామీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఫీల్డ్ అసిస్టెట్లు కూలీలకు ఎక్కువ పనిదినాలు కల్పిస్తూ మండలానికి పేరు తీసుకువచ్చారని అధికారులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా మండలంలోని ములుగుపల్లి పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, మహాముత్తారం ఫీల్డ్ అసిసెంట్ శ్రీపతి పద్మను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నం సుభద్ర, జెడ్పీటీసీ శారద, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, ఎంపీఓ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: కేక్ కట్ చేస్తున్న అధికారులు



మహాముత్తారం: ఫీల్డ్ అసిస్టెంట్‌ను సన్మానిస్తున్న అధికారులు

ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం



బియ్యం అందజేస్తున్న నాయకులు

మంగపేట: మండలంలోని రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రావిచెట్టు ప్రాంతంలో గల మోదుగు రాములు అనే వ్యక్తికి చెందిన పూరి గుడిసె, మోటార్ ప్రమాదవశాత్తు విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌లో గురువారం అర్ధరాత్రి దగ్ధమైయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. నిరుపేద కుటుంబానికి చెందిన బాధితుడు రాములు హోటల్ నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రాత్రి హోటల్ మూసి వేసి నిద్రిస్తున్న క్రమంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంటికి నిప్పు అంటుకొని కాలి బూడిదయింది. సంఘటన స్థలాన్ని శుక్రవారం తహసీల్దార్ వీరస్వామి, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు పరిశీలించి ఆస్థి నష్టాన్ని అంచనా వేశారు. ఆస్థి విలువ రూ.3లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. తక్షణ సాయంగా 50 కేజీల బియ్యం అందజేసి ప్రభుత్వ పరంగా రావలసిన ఆర్థిక సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింగరావు, శంకర్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, జ్వాలా ట్రస్టు అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం బాధిత కుటుంబానికి అందించారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలి



మాట్లాడుతున్న శ్రీనుబాబు

కాటారం: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లి ప్రతిభ చాటాలని శ్రీపాద ట్రస్టు చైర్మన్, మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు అన్నారు. శ్రీపాద స్మారకార్థం కాటారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపీఎల్–1 క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం శ్రీనుబాబు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని ప్రతి క్రీడాకారుడు తన ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. గ్రామీణ క్రీడాకారుల్లో ఎనలేని ప్రతిభ దాగివుందని వారి ప్రతిభకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. యువతకు చదువే కాకుండా క్రీడా రంగాలు సైతం ఉన్నత స్థానాన్ని కల్పిస్తాయని క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, సీఐ రంజిత్ రావు, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ, నాయకులు నాయిని శ్రీనివాస్‌రావు, విలాసరావు, దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గ సభ్యులకు సన్మానం



మల్హర్: పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న ప్రత్యేకాధికారి అవినాశ్

మల్హర్: సర్పంచ్‌ల, వార్డు సభ్యుల పదవీ కాలంలో ముగియడంతో మండలంలోని తాడిచర్ల, మల్లారం గ్రామాల్లో పాలక వర్గ సభ్యులకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు సన్మాన సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులను ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలలో ప్రత్యేకాధికారులు అవినాష్, కార్యదర్శులు శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారంలో..

మహాముత్తారం: సర్పంచ్‌ల, వార్డు సభ్యుల పదవీకాలం ముగియడంతో శుక్రవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో వారికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మండలంలోని పదవీకాలం ముగిసిన పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నం సుబద్ర, జెడ్పీటీసీ లింగమల్ల శారద, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మహదేవపూర్: పౌష్టికాహారంతో తీసుకోవడంతో ఆరోగ్యంగా ఉంటామని వైద్యులు దీప్తి, రవి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జునియర్ కళాశాల విద్యార్థినులకు శుక్రవారం రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఎనీమీయా ముక్త భారత్ ఆరోగ్య వైద్య శిబిరంలో విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి రక్తహినత కల్గిన వారికి తగిన పోషకహరం తీసుకోవాలని సూచించారు. రక్తహినత ముక్త భారత్ ప్రోగ్రాం అధికారులు కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, అధ్యాపకులు రమేష్, సరిత, సదశివ్, సంధ్య నాగలక్ష్మి, శైలజ, పిన్నయ్య, విద్యార్థినులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

ములుగు రూరల్: మండలంలోని పత్తిపల్లి గ్రామానికి చెందిన బుర్ర అయిలయ్య ఇటీవల తాటి చెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మునిపల్లి శ్రీనివాస్‌గౌడ్, గౌడ ఐక్య వేదిక జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతిగౌడ్ శుక్రవారం పరామర్శించి చేయూతనందించారు. అయిలయ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. వారి వెంట నాయకులు నాగపురి హరినాధ సాగర్‌గౌడ్, రమేష్ ఉన్నారు.

పత్తిపల్లిలో..

మండలంలోని పత్తిపల్లి గ్రామానికి చెందిన పార్టీ సినియర్ నాయకుడు దాసరి మహేందర్ తండ్రి కట్టసారయ్య మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ శుక్రవారం పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సముద్రాల స్వామి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, నల్లెల్ల భరత్, భిక్షపతి, రఘు, ప్రతాప్, రాజేందర్, రవీందర్ ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తున్న ఎస్సై శాఖాన్

చిట్యాల: మద్యం తాగి వాహనాలు నడపొద్దని సెకండ్ ఎస్సై ఎండీ శాఖాన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతారని తెలిపారు. తనిఖీలో ఒకరిపై డ్రంకన్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నంబర్ ప్లేట్ లేని మూడు వాహనాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. సరైనా ధ్రుత్రాలు లేకపోవడంతో 10 వాహనాలపై చలానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రవి, లాల్‌సింగ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.